

# ఎల్లో సింగం

## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 284 | పేజీలు 13 | వెల 4/- | గురువారం 2 అక్టోబర్ 2025

# ఇంటికే సంక్షేమం.. చేతికి పింఛన్!

## పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు



- సంక్షేమంలో ఏపీ అగ్రస్థానం
- 16 నెలల్లో రూ.48,019 కోట్ల పింఛన్లు
- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగు
- మహిళలకు రూ.28,000 కోట్ల మద్దతు
- అక్టోబర్ 4 నుంచి 'ఆటో డ్రైవర్ సేవలో'
- 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు
- త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీ
- ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల బీమా
- ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది
- జీఎస్టీ 2.0కు తగ్గింపు.. మధ్య తరగతికి నెలకు రూ.1500 వరకు ఆదా
- తుగ్లక్ పాలన పోయింది-ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- విజయనగరం జిల్లా దత్తి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు

*"పేదల ముఖాల్లో చిరునవ్వు పెడుతూ... ఇంటి తలుపు దాటి సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశంలో ఎక్కడా లేని విధంగా – ఒక్కరోజే లక్షల మందికి పింఛన్లు, వేల కోట్ల రూపాయలతో ఊహించని భరోసా! ఈసారి దత్తి గ్రామం వేదికగా... సీఎం స్వయంగా చేతులారా పింఛన్లు అందించి, ఆపదలో ఉన్నవారి బాధలు ఆలకించి, ప్రభుత్వమే కుటుంబమని చాటిచెప్పారు. ఇది మామూలు పథకం కాదు – ఇది పేదల జీవితాల్లో వెలుగు తెచ్చే సంకల్పం."*

# అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి యజ్ఞం కొనసాగాలి

### - సీఎం చంద్రబాబు దసరా శుభాకాంక్షలు



*తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు. సకల చరాచర జీవరాసులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ నవరాత్రి సందర్భంగా అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నాం. రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఇదే విధంగా కొనసాగాలి. సంక్షేమం, అభివృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలి. అనునిత్యం పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు , పేదల సేవలో పెన్షన్లు, మహిళామతల్లులకు ఆసరాగా నిలిచే 'దీపం', ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీశక్తి', బిడ్డలను విద్యావంతుల్ని చేసే 'తల్లికి వందనం' రైతుకు అండగా నిలిచే 'అన్నదాత సుఖీభవ', పేదల చేయిపట్టి అభివృద్ధి వైపు నడిపే 'పీ4' విధానం, పారిశ్రామిక ప్రగతితో ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... మరొక్క మారు అందరికీ సీఎం చంద్రబాబు విజయదశమి శుభాకాంక్షలు.*

# నేడు సీఎం చంద్రబాబు విజయవాడలో పర్యటన

### 3 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

**అమరావతి, అక్టోబర్ 1(ఎల్లో సింగం) :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం విజయవాడలో పర్యటించనున్నారు. మొదటగా సాయంత్రం 4.30 గంటలకు ఎస్ ఎస్ కన్వెన్షన్‌లో జరిగే ఖాదీ సంత కార్యక్రమానికి హాజరవుతారు. అక్కడ ఏర్పాటు చేసిన ఖాదీ స్టాల్స్ పరిశీలిస్తారు. అనంతరం 6.05 గంటలకు ఎంజీ రోడ్డులో నిర్వహించే విజయవాడ ఉత్సవ్ కార్నివాల్‌లో పాల్గొంటారు. అక్కడ నుంచి రాత్రి 7.20 గంటలకు గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి హాజరవుతారు.

# ఏపీకి నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

- ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- మంగసముద్రం, బైరుగనిపల్లె, పలాస, శాఖమూరులో కేవీఎస్‌లు
- విద్యా అభివృద్ధికి కేంద్రం కీలక నిర్ణయం
- నాణ్యమైన విద్యకు ఇది గొప్ప అవకాశం: మంత్రి లోకేశ్

**అమరావతి, అక్టోబర్ 1(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విద్యారంగంలో గొప్ప ప్రోత్సాహం లభించింది. రాష్ట్రంలో నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

చిత్తూరు జిల్లాలోని మంగసముద్రం, బైరుగనిపల్లె (కుప్పం మండలం), శ్రీకాకుళం జిల్లాలోని పలాస, అమరావతి సమీపంలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ నాలుగు కొత్త కేవీఎస్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ నిర్ణయం మన రాష్ట్రంలోని విద్యా సేవలు అందని ప్రాంతాలలో నాణ్యమైన విద్యను పొందే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పిల్లల విద్య అవసరాలను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుంది," అని పేర్కొన్నారు. ఆయన ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. విద్యామంత్రి నారా లోకేశ్ ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. ఆయన ట్వీట్ చేస్తూ, "సంస్కరణలతో నాణ్యమైన విద్య అందించేందుకు వేగంగా అడుగులు వేస్తున్న రాష్ట్రానికి ఇది గొప్ప వరం. కేంద్రం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు," అని తెలిపారు.




**YELLOW SINGAM**

**విజయదశమి పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) నాడు సెలవు ప్రకటించబడింది.**
**ఈ కారణంగా శుక్రవారం (3వ తేదీ) 'ఎల్లో సింగం' పత్రిక ప్రచురించబడదు.**
**పత్రిక మళ్లీ శనివారం (4వ తేదీ) నుంచి పునరుద్ధరణ అవుతుంది.**



# ఇంటికే సంక్షేమం.. చేతికి పింఛన్!

## - పేదల సేవలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

- సంక్షేమంలో ఏపీ అగ్రస్థానం
- 16 నెలల్లో రూ.48,019 కోట్ల పింఛన్లు
- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగు
- మహిళలకు రూ.28,000 కోట్ల మద్దతు
- అక్టోబర్ 4 నుంచి 'ఆటో డ్రైవర్ సేవలో'
- 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు
- త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీ
- ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల బీమా
- ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది
- జీఎస్టీ 2.0కు తగ్గింపు.. మధ్య తరగతికి నెలకు రూ.1500 వరకు ఆదా
- తుగ్లక్ పాలన పోయింది-ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- విజయనగరం జిల్లా దత్తి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు



**గజపతినగరం, దత్తి, అక్టోబర్ 1(ఎల్లో సింగం):** ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం, దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేశామని అన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 63,50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

### పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం

గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే రద్దు చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 'లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ.30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ.75 చేశాను. 2014లో రూ.1000, తర్వాత రూ.2000 వేలకు పెంచాను అని ముఖ్యమంత్రి అన్నారు.

### దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే

మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంతో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు వివిధ రకాల పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లు మాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

### మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం

సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లను 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకం వల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు10 కోట్ల ప్రయాణాలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్ లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీ శక్తి కోసం ఖర్చు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

### ఈనెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం

డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని సీఎం అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్ లో మొదటి హామీ మెగా డీఎస్సీ. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

### 2029 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు

2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. అందరికీ రూ.2.5 లక్షలు మేర ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63 కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు

తరవాయి 3లో ..

# ఇంటికే సంక్షేమం.. చేతికి పింఛన్!

## - పేదల సేవలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు







2వ పేజీ తరువాయి..

రూ.25 లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దాదాపు రూ.8 వేల కోట్లు తగ్గుతుంది. అయినప్పటికీ జీఎస్టీ 2.0ను స్వాగతిస్తూ శాసన సభలో తీర్మానం చేశాం. కారణం...పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం కలుగుతుంది అనేది మా ఆలోచన. కొత్త శ్లాబుల వల్ల ప్రతి కుటుంబానికి.. ప్రతినెలా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుంది అని సీఎం తెలిపారు.

**భవిష్యత్ లోనూ కరెంటు చార్జీలు పెంచబోం**

ఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. 'సమర్ధ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. గత ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. నవంబర్ నుంచి యూనిట్ కు 13 పైసలు తగ్గుతాయి. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు గరిష్టంగా రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది**

ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. 'ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. గత పాలకుల వల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. 2026 ఆగస్టు నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. విజయనగరం పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లా. వంశధార, నాగావళి, తోటపల్లి, తారకరామ తీర్ధసాగర్ సహా అనేక ప్రాజెక్టులు మేమే ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడం వల్ల నీటి ఎద్దడి తీరుతుంది. రూ.25 కోట్ల వ్యయంతో సార్వగడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలోగా పూర్తిచేసి నీరు అందిస్తాం. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తాం. శాసనాపల్లికి హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేస్తాం. మర్రివలస నుంచి గజపతినగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. అటు విశాఖ నగరానికి టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి సమీపంలోనే ట్రైబల్ యూనివర్సిటీ కూడా నిర్మాణమవుతోంది. రూ.1.47 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుంది అని ముఖ్యమంత్రి తెలిపారు.

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం**

గతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, సభకు వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని ముఖ్యమంత్రి అన్నారు. 'గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చింది. కొన్ని పార్టీలకు మంచి పనులు చేయడం రాదు. ఇతరులు చేస్తే తట్టుకోలేరు. అడుగడుగునా అడ్డుకునే కుట్రలు చేస్తారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తారు. అలాంటి వారి ఆటలు సాగవు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే అదే వారికి చివరిరోజవుతుంది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**శ్రీవారి ఆశీస్సులతో ముందుకు**

నాపై 24 క్లైమోర్ మైన్స్ పేల్చితే... సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామే ప్రాణభిక్ష పెట్టాడు. ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లోనూ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రాణదానం ట్రస్ట్ కింద రూ.688 కోట్ల నిధులను సమీకరించి తిరుపతిలో ఉండే ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం. రాష్ట్రంలో 17 లక్షల శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయంటే అందులో సేవకుల కృషి కూడా ఉంది. విదేశాల్లో ఉంటున్న మన తెలుగు డాక్టర్లు ఓ వారం రోజులు తిరుపతిలో పేదలకు వైద్యం చేసి శ్రీవారి దర్శనం చేసుకోమని నేను పిలుపునిచ్చాను. దేశవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మిస్తున్నాం. అలాగే మసీదులు, చర్చిలు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేస్తున్నాం అని సీఎం చంద్రబాబు తెలిపారు.







# కొరియా టెక్‌తో ఏపీకి నూతన దిశ

## - సియోల్ మోడల్‌పై మంత్రి నారాయణ అధ్యయనం

- వేస్ట్ టు ఎనర్జీ, ఏఐ టెక్నాలజీపై కీలక భేటీలు
- అమరావతిలో ప్రాజెక్టులకు మల్టీనేషనల్ కంపెనీల ఆసక్తి
- డంపింగ్ యార్డ్ రహిత నగరాల దిశగా ఏపీ ముందడుగు




**దక్షిణ కొరియా/అమరావతి, అక్టోబరు 1(ఎల్లో సింగం):**

దక్షిణ కొరియాలో పర్యటన చేస్తోన్న మంత్రి నారాయణ, అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ సిటీల అభివృద్ధిలో సియోల్ తరహా విధానాలను అమలుచేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా, సుస్థిర నగరాల నిర్మాణం కోసం సమగ్ర అధ్యయనం చేయడం లక్ష్యంగా ఈ పర్యటనను కొనసాగిస్తున్నారు. గత మూడు రోజులుగా ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి పలు మల్టీనేషనల్ కంపెనీలను సందర్శించిన మంత్రి, వారి సీఈవోలతో భేటీ అయ్యారు. అలాగే, ఏపీ ఈడిబి ఆధ్వర్యంలో జరిగిన 'పార్ట్‌నర్‌షిప్ రోడ్ షో'లో పాల్గొని ప్రముఖ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించారు.

సియోల్ సమీపంలోని సీఈఓఎక్స్‌లో జరుగుతున్న 'స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్‌పో 2025'ను బుధవారం సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి సందర్శించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఎక్స్‌పోలో, ప్రపంచవ్యాప్తంగా 200 నగరాల నుండి 300 కంపెనీలు, 60,000 మందికి పైగా పాల్గొన్నారు. "ఫ్యూచర్ సిటీస్" అనే థీమ్‌తో, ఈ ఎక్స్‌పోలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ టెక్నాలజీ వినియోగంపై ప్రముఖ సంస్థలు తమ ప్రదర్శనలు అందించాయి.

రాబోయే తరానికి ఉపయోగపడే హ్యూమనాయిడ్ రోబోట్‌లు, వాతావరణ మార్పులకు సరిపోయే సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై మంత్రి నారాయణ సవివరంగా పరిశీలించారు.

ఇదే ఎక్స్‌పోలో, సిటీ నెట్ సీఈఓ చాంగ్ జే బక్‌తో మంత్రి నారాయణ భేటీ అయ్యారు. ప్రపంచ పటంలో సస్టైయినబుల్ సిటీస్ అభివృద్ధిలో ముందున్న ఈ సంస్థ, పర్యావరణ హితమైన పూర్ణ పట్టణ అభివృద్ధికి ఏపీకి సహకరించాలని మంత్రి కోరారు.

మధ్యాహ్నా సమయంలో, కోరియాకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థలు - కున్హ్వా ఇంజినీరింగ్ అండ్ కన్సల్టింగ్ కంపెనీ లిమిటెడ్, గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్ హోల్డింగ్స్ చైర్మన్లతో మంత్రి సమావేశమయ్యారు. స్మార్ట్ సిటీలు, వేస్ట్ టు ఎనర్జీ, టౌన్ ప్లానింగ్, ఎన్విరాన్‌మెంటల్ సస్టెయినబిలిటీ, థీమ్ పార్క్‌లు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అమరావతిలో భవిష్యత్ ప్రాజెక్టులకు ఈ సంస్థలు ఆసక్తిని వ్యక్తం చేశాయి.

తర్వాత, సియోల్ సమీపంలోని పాంగ్యోలో ఉన్న అత్యాధునిక వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను మంత్రి సందర్శించారు.

అక్కడి ప్లాంట్‌లో ఘన వ్యర్థాలను 1000 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలో తగలబెట్టి విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదే నమూనాను ఏపీలో అమలు చేసేందుకు, ప్రస్తుతం రెండు ప్లాంట్లు నడుస్తున్నప్పటికీ, మరింతగా విస్తరించేందుకు కొత్తగా ఆరు ప్లాంట్ల ఏర్పాటు జరుగుతోంది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. ఈ నేపథ్యంలో సియోల్‌లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఏపీలోనూ వినియోగించే దిశగా మంత్రి నారాయణ పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# దేవరగట్టు సంబరం.. ఓ సమరం..!

- ◆ దేవరగట్టు.. భక్తి, పోరాటం, పూరాణ గాథ
- ◆ బన్ని ఉత్సవం.. ఓ సమరం... ఓ సంప్రదాయం
- ◆ కాగడాల్లో భక్తి... రాళ్లలో ఆరాధన
- ◆ మణి..మల్లాసురుల సంహారానికి జ్ఞాపకంగా దేవరగట్టు
- ◆ కాళభైరవుని జైత్రయాత్ర.. దేవరగట్టు చరిత్ర
- ◆ పండుగలా కాదు... పూరాణ సమరంలా బన్ని ఉత్సవం
- ◆ పరమేశ్వరుని ఆశీస్సులు... ప్రజల విశ్వాసానికి ప్రతిరూపం
- ◆ దేశంలో ఎక్కడా లేని జాతర... దేవరగట్టు బన్ని వైభవం
- ◆ రాత్రి 12కు మొదలైన భక్తి సమరం... ఉత్సవంలో ఉప్పెన
- ◆ దేవరగట్టు.. శివభక్తి మేళవిన పౌరాణిక యుద్ధరంగం



**హొళగుంద, అక్టోబర్ 1(ఎల్లో సింగం):**

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు గ్రామంలో ప్రతియేటా దసరా సందర్భంగా జరిగే మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు అద్భుత భక్తి సాంప్రదాయానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా, అర్ధరాత్రి భక్తులు రింగుల కర్రలతో తలపెట్టే ఈ యుద్ధనాటిక ప్రాథమికంగా ఓ పురాణగాథ ఆధారంగా సాగుతోంది. లక్షలాది మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొని, కాగడాలతో కొండపైకి చేరుకుంటూ మాల మల్లేశ్వరుని జైత్రయాత్రను తిలకిస్తారు.

ఈ ఉత్సవాలకు కేంద్ర బిందువైనది పూర్వకాలపు పురాణ గాథ. శతాబ్దాల క్రితం రుషులు, మహర్షులు లోకకల్యాణం కోసం దేవరగట్టు కొండపై యజ్ఞాలు చేస్తుండగా, మణి, మల్లాసురులు అనే రాక్షసులు వాటిని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తారు. అప్పట్లో బ్రహ్మ, విష్ణువు సైతం వారిని ఎదుర్కోలేక, చివరికి పరమేశ్వరుడు కాళభైరవుడిగా అవతరించి మణి, మల్లాసురులను సంహరిస్తాడు. ఆ యుద్ధ సమయంలో మణి రాక్షసుడు - తన పేరు ఎప్పటికీ గుర్తుండిపోవాలని వరం కోరగా - స్వామి పేరు "మాళమల్లేశ్వరుడు"గా ప్రసిద్ధి పొందింది. మల్లాసురుడు మాత్రం సంవత్సరానికి ఐదు పిడికెళ్ల రక్తం కావాలని కోరగా, తాను ఆశించిన విధంగా రక్త తర్పణం జరిగేలా వరమిచ్చాడు.

ఈ పురాణ నేపథ్యంతో ప్రతి దసరా రోజున 'బన్ని' ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. నెరణికి, నెరణికితాండ, కొత్తపేట, ఎల్లార్తి తదితర గ్రామాల పూజారులు కలిసికట్టుగా కొండపైకి మూడున్నర మైళ్ల దూరాన్ని కర్రలతో సాగుతూ దేవతామూర్తులను ఊరేగింపుగా తీసుకురావడం ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ. ఈ సందర్భంగా భక్తులు దివిటీలు, కర్రలతో తమ భక్తిని ప్రదర్శించడంతోపాటు, యుద్ధాన్ని స్మరించుకుంటారు.

ఈ ఏడాది (2025) బన్ని ఉత్సవాలు సెప్టెంబర్ 27న కంకణధారణతో ప్రారంభమై, విజయదశమి(అక్టోబర్ 2) రోజున మంగళ్యధారణ, కళ్యాణోత్సవం, జైత్రయాత్ర, రక్తపడి, శమీవృక్షంలో శాంతి సాధన తదితర కార్యక్రమాలతో సాగాయి. అక్టోబర్ 3న దైవవాణి, 4న పంచామృతాభిషేకం, రథోత్సవం, 5న గొరవయ్య ఆటలు, వసంతోత్సవం, 6న స్వామివారి కంకణ విసర్జనతో ఉత్సవాలు ముగిశాయి.

ఈ విశిష్ట సంప్రదాయాన్ని తిలకించేందుకు ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలివస్తారు. వేల సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో సాగుతున్న ఈ సంబరం, దేవరగట్టు నేలపై పునర్జన్మ పొందిన ఓ పూరాణిక సమరమే అని చెప్పొచ్చు.

# బన్నీ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## రక్తం చిందించకుండా బన్ని ఉత్సవాలు జరుపుకోండి: సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**హొళగుంద, అక్టోబర్ 1(ఎల్లో సింగం):**

రాష్ట్రంలోని ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో విద్యుత్ దీపాలు ఆసుపత్రి నీళ్ల తదితర పనులపై హొళగుంద తాసిల్దార్ నిజాముద్దీన్ ఎంపీడీవో విజయ లలిత మరియు సంబంధిత అధికారులతో ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బన్నీ ఉత్సవాలలో నెరనికి నెరనికి తండా కొత్తపేట గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో బన్నీ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు బన్ని ఉత్సవాల్లో రక్తం చిందించకుండా బన్నీ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు బన్ని ఉత్సవాల్లో భాగంగా తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని పండగను జరుపుకోవాలని అన్నారు బన్ని ఉత్సవాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై ప్రత్యేక నిగా ఉంచామని వారు హెచ్చరించారు బన్నీ ఉత్సవాలకు 100 సిసి కెమెరాలు ఐదు డ్రోన్ కెమెరాలు 20 పడకాల ఆసుపత్రి రెండు లక్షల వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేశామన్నారు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం



**అమరావతి, (ఎల్లో సింగం)**
విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ విజయదశమి అనేది సత్యం, ధర్మం, న్యాయం చెడుపై సాధించే విజయానికి ప్రతీక. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సుభిక్షం నింపాలని మనసారా కోరుకుంటున్నాను. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రధాన ప్రాధాన్యం ఇస్తూ, పంటలకు మద్దతు ధరలు కల్పించడం, రాయితీలు ఇవ్వడం, సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడం ద్వారా రైతుల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించగలిగాం. రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం. గడచిన కొద్ది నెలల్లోనే రైతు బంధువులందరికీ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ విజయదశమి సందర్భంలో రైతాంగం మరింత బలపడాలని, వారి శ్రమతో ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా మారాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.



**విజయనగరం : ఎల్లో సింగం న్యూస్**
ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా విజయనగరం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనురాధ బేగం పుట్టినరోజు సందర్భంగా , పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే పులివర్తి నాని





**చంద్రగిరి(ఎల్లో సింగం)**
చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టుగళ్ళు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ యడంవారిపల్లి గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని.యడంవారిపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.తుడా , పంచాయతీ నిధులతో సుమారు 10 లక్షల రూపాయలతో నూతన వాటర్ ప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి మోటార్ ను ఆన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే.త్రాగు నీరును బిందెలు ద్వారా మహిళలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,యడంవారిపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగు నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది: ఎమ్మెల్యే పులివర్తి నాని యడంవారిపల్లి గ్రామంలోని స్కూల్, అంగన్వాడీని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.స్కూల్, అంగన్వాడీ సమస్యను అక్కడికక్కడే జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులు కోరిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**అవనిగడ్డ: ఎల్లో సింగం న్యూస్**
అవనిగడ్డలోని సింహాద్రి కాలనీ మండలి నగర్లో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీసీ అధ్యక్షులు దాసినేని శ్రీనివాస్, నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, మేడికొండ విజయ్, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట తప్పం,

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో ,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి (ఎల్లో సింగం)**
చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టుగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి బీ.సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం.కార్యక్రమానికి కుమ్మరపల్లి బీ.సీ కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.ప్రతీ నెల 1వ తేదీ, కొన్ని సందర్భాల్లో ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని తెలిపిన ఎమ్మెల్యే .



# ఎన్టీయార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి



**తిరుపతి రూరల్ ఎల్లో సింగం**
తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన పింఛన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు బుధవారం మన చంద్రగిరి ఎమ్మెల్యే నాని ఆదేశానుసారం తిరుపతి రూరల్ పెరుమాళ్ళపల్లి పంచాయతీ కోప్రవాండ్లపల్లి నందు టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈశ్వర్ రెడ్డి,తిరుపతి రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.

# పీహెచ్సీ వైద్యులకు అన్యాయం చేయొద్దు

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 20 ఏళ్లుగా విధులు నిర్వహించినా పదోన్నతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆ సంఘ అధ్యక్షుడు వినోద్కుమార్ అన్నారు. వైద్యుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలి పారు. పీహెచ్సీ వైద్యులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉన్నత విద్యకు తగి నంత కోటాను ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ మాటను విస్మరించిందన్నారు. సీహెచ్సీల్లో పనిచేసే వారికి మూడేళ్లకే ఉద్యోగోన్నతి కల్పిస్తున్నారని గుర్తుచేశారు. పల్లెలు, గిరిజన, అటవీ ప్రాంతాలకు దగ్గరగా పనిచేస్తున్న వారికి అలవెన్సులు అందడం లేదన్నారు. 104, సంచార చికిత్స వైద్యాలయాల పరిధిలో ఉన్నవారికి రూ.5 వేల చొప్పున టీఏ ఇస్తామన్నారని, ఇంతవరకు అమల్లోకి రాలేదని పేర్కొన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు.



# జీఎస్టీ తగ్గింపుపై రైతన్నల సంబరం..

## నగరంలో ట్రాక్టర్ ర్యాలీ

-స్వయంగా ట్రాక్టర్ నడిపి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

-క్లాక్ టవర్ నుంచి సప్తగిరి వరకు ట్రాక్టర్లతో ర్యాలీ

-పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు

-ఇది రైతు పక్షపాతప్రభుత్వమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-గత ఐదేళ్లలో రైతులకు ఏం చేశారని వైసీపీని నిలదీసిన ఎమ్మెల్యే





అనంతపురం ఎల్లో సింగం

ప్రధానిమోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు పై అనంతపురం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ట్రాక్టర్ నడిపి అందర్నీ ఆకర్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో ఈ ప్రదర్శన సాగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పచ్చ కండువాలతో క్లాక్ టవర్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు వందలాది ట్రాక్టర్లతో ఈ ప్రదర్శన సాగింది. టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పచ్చ కండువాలతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల అత్యధికంగా ప్రయోజనాలు పొందుతున్నది వ్యవసాయ రంగం అన్నారు. ఈ ఐదారు రోజుల్లోనే వందల సంఖ్యలో ట్రాక్టర్లు కొనుగోలు చేశారన్నారు. గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ 5శాతానికి తగ్గించడంతో రైతులు వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటివి కొనుగోలు చేస్తున్నారన్నారు. గతంలో డ్రిప్పుపై 18 శాతం ఉన్న జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించారన్నారు. అందులో 2.5శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ ఏడాదిలోనే లక్ష ఎకరాలకు పైగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. వైసిపి పాలనలో ఒక ఎకరానికి కూడా డ్రిప్పు అందించిన పాపాన పోలేదన్నారు. గతంలో అనంతపురం జిల్లాని అంతా కరవు ప్రాంతం అనే వారని.. కానీ ఇప్పుడు హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా గాలికి వదిలేస్తే.. కేవలం వందరోజుల్లో కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులు పెంచారన్నారు. 3500 కోట్లు ఖర్చు చేసి.. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి కూడా నీరు తీసుకెళ్లారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతులే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతోందని.. ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## తక్షణమే బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలి

- రోడ్డు మొత్తం రాళ్ళు లేచివడంతో, బూడిద గుట్టలు సమాంతరంగా చదరకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- ముసుని గుంట నుండి నరసాపురం వరకు తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలి.ఏపీ ఆదివాసీ జేఏసీ

దేవి పట్నం అక్టోబర్ 1 (ఎల్లో సింగం ప్రతినిధి):



ముసుని గుంట నుండి నరసాపురం గ్రామం వరకు రోడ్డు మొత్తం రాళ్లు లేసిపోయి, బూడిద గుట్టలు చదరకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున తక్షణమే బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని ముసుని గుంట గ్రామం నుండి రంపచోడవరం మండలం నరసాపురం గ్రామం వరకు ప్రభుత్వాలు మారుతున్న,అధికారులు మారుతున్న ఈ రోడ్డుకి నేటికీ మోక్షం కలగలేదు అన్నారు.ఈ రోడ్డునే కాకుండా ఏజెన్సీ మారుమూల గ్రామాలన్నిటికీ తక్షణమే బీటీ రోడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## రక్తదాతకు అభినందనలు




జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం భాను గారిని మెమొంటోస్ ఇచ్చి అభినందించడం జరిగింది రంగదాం భాను గారు మాట్లాడుతూ ఇప్పటివరకు 15 సార్లు రక్తం 06 సార్లు రక్త కణాలు 133 మందితో బ్లడ్ ఇప్పియ్యడం జరిగింది అని తెలిపారు ఇప్పటివరకు సహకరించి సపోర్ట్ చేసిన రక్తదాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు కృతజ్ఞతలు తెలియజేశారు అత్యవసరంగా రక్తం అవసరం ఉన్న రక్తదానం చేద్దామనుకున్నా కాల్ గాని 9959873517 మెసేజ్ గాని చేయగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు

## 3 ఇంక్లైన్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి 3 ఇంక్లైన్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బరిగెల సంపూర్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన చుంచుపల్లి మండలం 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యులు, భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు, ఉమ్మడి 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బరిగెల సంపూర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు : 1) సరోజ , భాగ్య మొదటి బహుమతి, 2) మనీ, బేరి సరోజ, రెండవ బహుమతి 3) గాండ్ల లక్ష్మి, మాధవి జాహ్నవి మూడవ బహుమతి, కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు, వీరికి బరిగెల సంపూర్ణ బహుమతులు అందజేయగా ఈ కార్యక్రమానికి భారత జాతీయ మహిళా సమైక్య సభ్యులు పద్మలత అధ్యక్షత వహించగా సిపిఐ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు బరిగెల భూపేష్ కుమార్, కార్యక్రమం లో ఈవెంట్ మేనేజర్ బరిగెల ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ గుత్తుల సరోజ, కడలి పద్మ,గాండ్ల లక్ష్మి, తుమ్మ నర్సమ్మ, బట్టు లక్ష్మి, మనీ, భాగ్య, దేవ సాని జయ, మాధవి, ఎస్. రమాదేవి,బైరి సరోజ,బరిగెల శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, గాండ్ల సర్వేశ్, కల్లూరి సాగర్,గడ్డం అనిరుద్,సాయి, జై వర్ధన్, తేజ, ఆకాష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల ‘దుర్గమ్మ’ నృత్య ప్రదర్శనలు




విశాఖపట్నం, ఎల్లో సింగం

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. విశాఖపట్నం మహానగరం గాజువాకలో అతిపెద్ద సెలస్ట్ అపార్ట్మెంట్ లో వందలాది మంది నివాసితుల మధ్య దుర్గమ్మ ప్రాశస్త్యాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపేలా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ప్రధానంగా మహిషాసుర మర్ధని, దుర్గమ్మ దశావతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్వదినాల్లో ఇలాంటి నృత్య రూపకాలు వాడవాడలా ప్రదర్శితమయ్యేలా పెద్దలు శ్రద్ధ వహిస్తే బాగుంటుంది. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నిర్వాహకులను, చిన్నారులను అభినందించారు.

# పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం

## ఎమ్మెల్యే ఎం. శిరీష దేవి..







రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): తెలుగుదేశంపార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నూతనంగా ఎంపికైన మండలం పార్టీ అధ్యక్షులు మరియు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లకు దేవస్థానాల చైర్మన్ మరియు పాలక మండలి సభ్యులకు ఆత్మీయ అభినందన సన్మాన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సేవలందించిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. అలాగే నూతనంగా ఎంపికైన మండల పార్టీ అధ్యక్షులు దేవి పట్నం గోళ్ళ చంటిబాబు, పెంటపాటి అనంతమోహన్ -రంపచోడవరం, పల్లాల వెంకటరెడ్డి - గంగవరం, జమాల్ ఖన్ చింతురు, మారేడుమిల్లి - గురుకు శేషకుమార్ అలాగే రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రాష్ట్ర పరిశ్రమలు మరియు మౌళిక వసతులు డైరెక్టర్ రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రాష్ట్ర పరిశ్రమలు మరియు మౌళిక వసతులు డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు మరియు రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత లను సన్మానం చేశారు. అలాగే సీతపల్లి గడి బాపనమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ దేవిపట్నం పోచమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మరియు డైరెక్టర్ లను పూలమాలలతో శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రస్తుతం రాష్ట్ర స్థాయి లో రెండు కార్పొరేషన్ లకు డైరెక్టర్ లు ఎస్టీ కమిషన్ లో డైరెక్టర్ స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు మంచిగా సేవలు అందిస్తూ పార్టీ కి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమం లో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి చిన్నం బాబు రమేష్, ఎస్టి కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, దేవీపట్నం సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల నాని, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి లో కాన్పు తల్లీ, బిడ్డకుక్షేమం

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ






వాయల్పాడు.ఎల్లో సింగం
ప్రభుత్వ ఆస్పత్రి లో ప్రసవం తల్లీ, బిడ్డకు క్షేమం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. చింతపర్తి పీ. హెచ్. సి. పరిధిలోని గండబోయన పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కు హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాతాశిశు సంరక్షణ సేవలపై, అందరికి క్యాన్సర్ పరీక్షలు, క్షయ వ్యాధి పై,వృద్ధుల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పి%శీ%చారు. ఈ సందర్భంగా డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ మాట్లాడుచు ప్రతీ నెల 9వ తేదీన నిర్వహించు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా హాజరైన గర్భవతులకు ఎత్తు, బరువు, రక్తపోటు, చక్కర, మూత్ర, రక్త పరీక్షలు నిర్వహించి వారిలో రెండవ, మూడవ కాన్పు వారిని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో కాన్పు కు రమ్మని ప్రోత్సహించిడం జరుగుతుంది అనీ, వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. అనంతరం రక్తం 10గ్రా కంటే తక్కువ ఉన్న గర్భవతులకు ఐరెన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ముఖ్యంగా బెల్లం చెక్కీలు, ఖర్జురం, ఎండు ద్రాక్ష, మునగాకు, బీట్రూట్, పచ్చి కొబ్బర, కరివేపాకు, గోగాకు పప్పు, మొలకత్తు దాన్యాలు, రాగి జావా, రాగి సంగటి, బెల్లం తో చేసిన పిండి వంటలు, మొక్కజొన్న కంకి, కాలేయం, చిక్కుడు, బీన్స్, దానిమ్మ పండు వంటి ఆహారం నిత్యం ఏదో ఒకటి రోజు తినే తిండిలో ఉండే విదంగా చూసుకోవాళన్నారు. చింతపర్తి పి. హెచ్. సి లో ఇద్దరు మహిళా వైద్యులు మరియు ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉన్నారని ఆస్పత్రి 24గంటలు తెరచి ఉంటుందని కావున కాన్పుకు చింతపర్తి పి. హెచ్. సి కి రావాలని సూచించారు. గర్భం ధరించినప్పటినుండి బిడ్డకు ఒక సంవత్సరము వచ్చు వరకు గర్భిణీ కి కిలకారి ఫోన్ 1600103660 నెంబర్ నుండి ఫోన్ కాల్స్ వస్తాయని ప్రభుత్వం గర్భిణీ సమయం లో పాటించాల్సిన జాగ్రత్తలు, సలహాలు ఇస్తారణి ఒకవేళ ఫోన్ లిఫ్ట్ చేసే లోపు కట్ ఐపోతే 14423నెంబర్ కు మళ్ళీ గర్భిణీ ఫోన్ చేసి సలహాలు తీసుకోవచ్చు అన్నారు. ఇందుకు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.కాన్పు కు రావడానికి 108వాహనం లో రావాలని, ప్రసవ అనంతరం ఇంటికి తల్లీ బిడ్డ ఎక్సప్రెస్ ద్వారా పంపడం జరుగుతుంది అన్నారు. అంతేకాక పి. హెచ్. సి లో కాన్పు ఐతే ఎన్టీఆర్ బేబీ కిట్,జనని సురక్ష యోజన పథకం ద్వారా రు 1000/-,వారి ఖాతా లో జమచేయడం జరుగుతుంది అన్నారు. మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా రు 5000/-కూడా వారి బ్యాంకు ఖాతా లో జమ చేయడం జరుగుతుంది అన్నారు. కాన్పు అనంతరం డిశ్చార్జ్ సమయం లో బిడ్డ జనన ధ్రువపత్రం ఇవ్వడం జరుగుతుంది. బిడ్డకు జీరో డోస్ టీకాలు అనగా పోలియో రాకుండా పోలియో చుక్కలు, కామెర్లు రాకుండా హెపటైటిస్ బి, క్షయ వ్యాధి రాకుండా బి. సి. జి. ఇంజక్షన్ ఇస్తామన్నారు. తల్లికి వ్యక్తిగత పరిశుభ్రత, తల్లి పాల ప్రాముఖ్యత, టీకాల అవస్యకత పై అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు.అందరికి క్యాన్సర్ పరీక్షలు లో భాగంగా నోటి, రొమ్ము, గర్భషయ క్యాన్సర్ లకు సంబందించిన స్క్రీనింగ్ లు చేయడం జరుగుతుంది అన్నారు. అక్టోబర్ 1వ తేదీ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు షుగర్, బి. పీ,టి. బి. స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. కరపత్రాలు పంపిణీ చేసి స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. అరుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు భాను, బహుద్దీన్, ఎల్. హెచ్. పి/సి. హెచ్. ఓ లు, ఏ. ఎన్. ఎమ్ లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్ ని కమిషనర్ పరిశీలన



గుంటూరు, ఎల్లో సింగం
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా సమయాలల్లో పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం బస్టాండ్ వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం బస్టాండ్ సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశు భ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# వేగం, పారదర్శకత, చిత్తశుద్ధి ఈ మూడు కలిపితే..సీబీఎన్

**- పింఛన్ల పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- బుడ్డప్పనగర్ లో కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా పింఛన్లు అందజేత**
**-గత ప్రభుత్వం 3రోజుల్లో చేసే పని.. మా ప్రభుత్వం 3గంటల్లో చేస్తోంది**
**- అవకతవకలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు ఇస్తున్నాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**
**- జిల్లాలో 2లక్షల 79వేల మందికి పింఛన్లు అందజేస్తున్నాం..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**
**-సాయంత్రం 6గంటలకు 99శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తాం**

అనంతపురం ఎల్లోసింగం

వేగం, పారదర్శకత, చిత్తశుద్ధి ఈ మూడు కలిపితే ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఆయన ఉదయం నుంచి ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేశారు. సాయి నగర్, నాయక్ నగర్, బుడ్డప్ప నగర్లలో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. బుడ్డప్ప నగర్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఇరువురు లబ్ధిదారులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నారా.. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అన్న అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో 22 కోట్ల 75 లక్షల రూపాయల పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకే 52% పంపిణీ పూర్తి చేశామన్నారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పటికీ పింఛన్ల పంపిణీకి మూడు రోజులు పట్టేదన్నారు. కానీ ఇవాళ మూడు, నాలుగు గంటల్లోనే మొత్తం పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది చంద్రబాబు ఆలోచన తీరుకు నిదర్శనమన్నారు. అలాగే గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా పింఛన్లు అర్హతలు లేని వారు తీసుకున్నారని విమర్శలు చేశారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెడుతూ.. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇవాళ కూడా 304 కొత్త పింఛన్లు ఇచ్చామన్నారు. రేషన్, పింఛన్లు పంపిణీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజల నుంచి దీనిపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2లక్షల 79వేల మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పంపిణీలో ఎక్కడా అక్రమాలకు అవకతవకలకు తావు లేదన్నారు. సాయంత్రం 6 గంటలకు మొత్తం 99శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ పావని, నగర పాలకు సంస్థ డీఈ నరసింహ, అర్బన్ తహసిల్దారు హరికుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, కార్యనిర్వహక కార్యదర్శులు గద్దం సుబ్రహ్మణ్యం, గాజుల ఆదెన్న, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పరమేశ్వర్, కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్





కృష్ణకుమార్,కార్పొరేటర్ బాలాంజ నేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లాపల్లవి, రాజారావు, టిడిపి నాయకులు సరిపూటి శ్రీకాంత్, సాకే జయప్ప, పుల్లన్న, కట్టుబడి బాబాజీ, జైబున్ని, మున్వర్, సింగవరం రవి, మణికంఠ బాబు, బళ్లారి గోపాల్, జాఫర్, నారాయణస్వామి యాదవ్, పూల భాష, గురు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆర్థిక భరోసా - ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు

**- నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**
**- రంగన్నగూడెంలో ఎన్.టి.ఆర్. ఆర్థిక భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు**





రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పాలసీలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను ఈరోజు ఉదయం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు పలగాని వీరాంజనీయులుతో కలిసి లబ్దిదారులకు ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు నిజమైన సంక్షేమ పాలన అందిస్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు భారతదేశంలోనే అన్ని రాష్ట్రాలకంటే మిన్నగా లబ్దిదారులకు 45వేల కోట్లు పంపిణీ చేయటం జరిగిందని, ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ల క్రింద బాపులపాడు మండలంలో ఈనెలలో 11,604 మంది లబ్దిదారులకు రూ.4.99 కోట్లు రంగన్న గూడెంలో 459 మంది లబ్దిదారులకు రూ.20.41 లక్షలు పంపిణీ చేయటం జరుగుతుందని, ఆటో డ్రైవర్లకు అడగకుండానే కూటమి ప్రభుత్వం ఏడాదికి 15వేలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఈనెల 4న లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమచేయటం జరుగుతుందని అన్నారు. జి.ఎస్.టి. తగ్గింపుతో సామాన్యులకు ఊరట, వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను కూటమి నాయకులు గ్రామాల్లో ప్రజలకు వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి పి. కృష్ణకాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ జె. రామకృష్ణ, డ్వాక్రా గ్రూప్ ప్రతినిధి కె.అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి ఉయ్యాల బహుకరించిన బంద్రుగొండ నివాసి రవి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల ద్వారా పాలకమండలికి బహుకరణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లోసింగం

పాల్వంచ : పాల్వంచ మండలం పరిధి కేశవాపురం జగన్నాధపురం గ్రామంలోని కనకదుర్గ దేవాలయం పెద్దమ్మ గుడికి బంద్రుగొండ గ్రామానికి చెందిన అనుగోజు రవి, సతీమణి కళావతి దంపతులు సుమారు 60 వేల రూపాయల విలువగల ఉయ్యాలను బహూకరించారు. బుధవారం దేవాలయం ఆవరణలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుదేవాలయం ఆవరణలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు . ద్వారా ఈ ఉయ్యాలను దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ,పాలక మండలి సభ్యులకు అప్పగించారు.దాతను అభినందించిన కొత్వాల పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఉయ్యాలను బహుకరించిన రవిని శాలువా కప్పి సత్కరించిన కొత్వాల ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,ఆర్టిఏ డైరెక్టర్ బాదర్ల జోషి, గ్రామస్తులు కొండం పుల్లయ్య, బండపెల్లి వెంకటనారాయణ,గంధం నరసింహారావు,దంతోజు కామాచారి, బాదర్ల నాగేశ్వరరావు, బానోతు బాలాజీ, పరిపూర్ణాచారి, శ్రావణి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక సంస్కరణలు కూటమికే సాధ్యం

## ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి

### నూతన జీ ఎస్టీ అవగాహన సదస్సు లో ఎమ్మెల్యే






రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి) :కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీ ఎస్టీ చాలా ఉపయోగమైందని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి అన్నారు. స్థానిక సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశపుహాలులో జీ ఎస్టీ విభాగం సహాయ కమిషనర్ వి. నూకరాజు అధ్యక్షతన వ్యాపార వేత్తలకు, ప్రజానీకానికి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలకు దసరా మరియు దీపావళి పండుగ కానుకగా కూటమి ప్రభుత్వం సూపర్ బహుమతి ఇచ్చిందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా అన్ని వర్గాల వారికి ఉపయోగ పడే రీతిలో జీ ఎస్టీ సంస్కరణ తీసుకు వచ్చుమన్నారు. దీనితో చిరు వ్యాపారాలకు, రైతులకు, యువ సాంకేతిక నిపుణులకు, విద్యా రంగానికి, రైతాంగానికి చాలా ఉపయోగం అన్నారు. ఆహార ఉత్పత్తులకు గతంలో 5% జీ ఎస్టీ ఉంటే ప్రస్తుతం రైతులకు, యువ సాంకేతిక నిపుణులకు, విద్యా రంగానికి, రైతాంగానికి చాలా ఉపయోగం అన్నారు. ఆహార ఉత్పత్తులకు గతంలో 5% జీ ఎస్టీ ఉంటే ప్రస్తుతం దానికి ఎలాంటి జీ ఎస్టీ లేదన్నారు. ఆల్కహాల్ లేని పానీయలకు గతంలో 12% ఉంటే దానినిప్రస్తుతం 5% ఉండేలా చేసారన్నారు. వ్యక్తి గత సంరక్షణ ఉపయోయపడే రోజు వారీ వినియోగించు వస్తువులకు గతంలో 18% శాతం ఉంటే ప్రస్తుతం దానిని 5% శాతం చేసినట్లు తెలిపారు. గృహోపకరణాలు కు గతంలో 12% శాతం ఉంటే ప్రస్తుతం దానిని 5% శాతం చేశామన్నారు. విద్యార్థులు మరియు విద్య రంగంలో గతంలో 12% శాతం జీ ఎస్టీ ఉంటే ప్రస్తుతం చాలా తగ్గించినట్లు తెలిపారు. మందులు మరియు వైద్య పరికరాలు గతంలో 12% శాతం ఉంటే ప్రస్తుతం 5% శాతం కేటాయించి నట్లు తెలిపారు. రైతులు మరియు నీటిపారుదల రంగంలో వారికి గతంలో 12% శాతం జీ ఎస్టీ ఉంటే ప్రస్తుతం దానిని కేవలం 5% శాతం ఉంచేలా చేసినట్లు తెలిపారు. వాహనాలు మరియు మొబిలిటీ రంగంలో గతంలో 28%శాతం జీ ఎస్టీ ఉంటే దానిని ప్రస్తుతం 18% శాతం ఉండేలా చేసినట్లు తెలిపారు. గృహ భవనం మరియు సామాగ్రి కి గతంలో జీ ఎస్టీ 28%శాతం ఉంటే దాన్ని 5% శాతం ఉండేలా చేశామన్నారు. ఎలక్ట్రానిక్ మరియు వినియోగదారులు ఉపకరణాలు గతంలో 28% శాతం ఉంటే ప్రస్తుతం వాటికి 18% శాతం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే బొమ్మలు మరియు క్రీడలు, చేతిపనులు గతంలో 12% శాతం జీ ఎస్టీ ఉంటే వాటిని ప్రస్తుతం 5% శాతం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఐటీడీఏ పథక నిర్వహణ అధికారి స్మరణ రాజ్ మాట్లాడుతూ జీ ఎస్టీ నూతన సంస్కరణ పై గ్రామస్థాయిలో చైతన్యం చేయాలని సూచించారు. అలాగే వినియోగదారులకు నూతన జీ ఎస్టీ వలన కలిగే లాభాలపై వ్యాపారవేత్తలు నోటీస్ బోర్డులో ఉండేలా చేస్తే బాగా అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబూ రమేష్ తదితరులు నూతన జీ ఎస్టీ విధానం పై వివరించారు. అనంతరం ఐటీడీ ఏ సమావేశపు హాలు నుండి అంబేద్కర్ కూడలి వరకూ ర్యాలీ నిర్వహించి వ్యాపార వేత్తలకు ప్రజలకు బ్రోచర్ అందించి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి చిన్నం బాబు రమేష్, జీ ఎస్టీ ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్ పద్మజ, %ూజూ% జయసుధ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ జి. సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ జి. పెద్దిరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, దేవిపట్నం సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోన్నల రాంబాబు(నాని), రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, సీతపల్లి బాపనమ్మ తల్లి గుడి డైరెక్టర్ సిద్దా వెంకన్నదొర, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, అధిక సంఖ్యలో ప్రజలు వర్తక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు

### సిఐటియు జిల్లా కార్యదర్శి టి సుబ్రమణ్యం








తిరుపతి (ఎల్లో సింగం) తిరుపతి పట్టణంలో బుధవారం సిఐటియు నగర 9వ మహాసభలను వేమన విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించడం జరిగిందని, అందులో చేసిన తీర్మానాలను, నూతన కమిటీ ని బుధవారం విలేకరుల సమావేశం లో ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ః తిరపతి లోని వివిధ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు పని భద్రత, కనీస వేతనాలు, చట్ట పరమైన హక్కులు విషయం లో అనేక ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలు లో టిటిడి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, స్విమ్స్ కార్మికులకు శానిటరీ వర్కర్ హోదాను వార్డ్ బాయ్ లుగా మార్చి మిగతా కార్మికులతో పాటు వారికి కూడా వేతనాలు పెంచాలని, రుయా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఈఎస్ఐ, పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలని తీర్మానాలు చేసామని తెలిపారు. అదే విధంగా నగరం లో అసంఘటిత కార్మికులుగా ఉన్న ఆటో, హమాలీ, చిరు వ్యాపారస్తులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేసి వారికి ప్రోత్సహకాలు అందించాలని కోరారు. తోపుడు బండ్ల వ్యాపారస్తులకు 2014 వీధి విక్రయ దారుల చట్టాన్ని అమలు చేయాలని ఈ మహాసభలు లో తీర్మానాలుచేసినట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారని తెలిపారు. సిఐటియు నగర అధ్యక్షులు పి. బుజ్జి, ప్రధాన కార్యదర్శి మాధవ్, కోశాధికారి డి. పార్థసారధిరెడ్డి, ఉపాధ్యక్షులుగా:కే. వేణుగోపాల్,టి సుబ్రమణ్యం,ఎం. రఘు,పి. రమేష్, ఆనంద్,బి . శ్రీరాములు, సహాయ కార్యదర్శులుగా ఆర్. సిద్దు, వి. ప్రభాకర్, నిర్మల్, రవి, నరసింహులు,మురళి తో పాటు నగర కమిటీ సభ్యులు గా 41 మందిని మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారని తెలిపారు. టి సుబ్రమణ్యం సిఐటియు జిల్లా కార్యదర్శి



విజయనగరం ఎల్లో సింగం విజయనగరం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనురాధ బేగం పుట్టినరోజు సందర్భంగా 46వ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షులు శ్రీమతి భీమునిపట్నం సుకన్య & పట్టణ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మాతా బుజ్జి గారు, యువత అధ్యక్షులు శ్రీ అట్టడా శ్రీను , పెనుమత్స మణికంఠ రాజు, నల్లబిల్లి వినయ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు



కైకలూరు ఎల్లో సింగం న్యూస్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు శ్రీ డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి నేతృత్వంలో “ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల “ ను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బంకపల్లి భాస్కరరావు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,సచివాలయ సిబ్బంది మాధూరి,బ్యాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం కొత్తగూడెం : జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం మరియు సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

# జిఎస్టి తగ్గింపు ద్వారా వ్యవసాయ రంగానికి మరింత ఊతం

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రెట్టింపు ప్రయోజనాలను అందిస్తూ అండగా నిలుస్తున్నాయి
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు



**చిత్తూరు, అక్టోబర్ 1(ఎల్లో సింగం)**
రైతాంగాన్ని ప్రోత్సహించే దిశగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్ల కొనుగోలు పై భారీ మొత్తంలో జీఎస్టీని తగ్గిచడమే కాక.., కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మరింత అండగా నిలిచాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు, బుధవారం చిత్తూరు కలెక్టరేట్లోని ఆవరణలో వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున ప్రదర్శనకు ఉంచిన ట్రాక్టర్ల, వివిధ వ్యవసాయ పనిముట్లను పరిశీలించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్,మురళి మోహన్.మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,, మాజీ ఎమ్మెల్సీ బి.ఎన్.రాజ..అంతకుమునుపు కలెక్టరేట్లోని PGRS సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జీఎస్టీ అవగాహన సదస్సును ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, భారత ప్రధాని ఆగస్టు 15న ఎర్రకోటనుండి జీఎస్టీ ఫలాలను ప్రకటించడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేందుకు దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. దేశ రైతాంగానికి భారీ ప్రయోగాన్ని చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్లపై 13 శాతం, 7 శాతం స్లాబులను సవరిస్తూ ఒకే ఒక్క స్లాబ్ గా ఐదు శాతం జీఎస్టీ కి తగ్గించడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది వరకు ఉన్న జి ఎస్ టి విధానంలో సంస్కరణలు తీసుకువచ్చి జి ఎస్ టి 2.0 ను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ విధానం ద్వారా గతం లో ఉన్న 0, 5, 12, 18, 28 లను కుదించి 0, 5, 18 శ్లాబ్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. నిజానికి ఈ శ్లాబ్ విధానం ద్వారా కేంద్ర రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గడంతో పాటు రాష్ట్రాలకు అందే నిధుల వాటా సైతం తగ్గే అవకాశం ఉందని, కానీ శ్లాబ్ విధానం లో మార్పులు రావడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ప్రభుత్వానికి అందే ఆదాయం తగ్గబోదని అంచనా వేయడం జరిగిందన్నారు. సామాన్య మానవుడి కొనుగోలు శక్తి ని పెంచి పరిశ్రమలు ఏర్పాటుతో రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందన్నారు. రెండు శ్లాబ్ విధానంతో పన్ను విధానం మరింత సులభతరం అయ్యిందన్నారు. జి ఎస్ టి 2.0 ద్వారా సామాన్య మానవులు వాడే నిత్యావసర ధరలు చాలా వరకు తగ్గాయని, జి ఎస్ టి 2.0 ద్వారా ముున్ముందు ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం ద్వారా దానికి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యం కూడా పేరుతుందని, దీంతో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగ రైతులకు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, డ్రోన్ లు, అక్వా కల్చర్ పరికరాలు, బయో పెస్టీసైడ్స్, అనుబంధ రంగ రైతులకు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, డ్రోన్ లు, అక్వా కల్చర్ పరికరాలు, బయో పెస్టీసైడ్స్, తదితరాల ధరలు తగ్గడం ద్వారా రైతులు మరింత ఆదాయాన్ని చూడొచ్చన్నారు.పూతలపట్టుఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగం, వైద్య పరికరాలు, విద్యా సామాగ్రి, ఆరోగ్య భీమా అంశాలపై పెద్ద ఎత్తున రాయితీలను అందించడంతోపాటు, కొన్నింటికి జీరో శాతం జీఎస్టీ కి పరిమితం చేయడం అభినందించదగిన విషయం అన్నారు. రాష్ట్రం, దేశం ప్రయోజనాల కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న ఇటువంటి ప్రభుత్వాలను మనం వెన్నంటే నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ ప్రతినిధి మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నదని అందులో భాగంగా జీఎస్టీ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారుజి.ఎస్.టి తగ్గింపుతో బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, రవాణా అంశాలకు పిల్లలు, సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ఫ్యాకేజింగ్, సెలూన్లు, స్పా. యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, హెుహెుమానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ-కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం హాస్పిటాలిటీ, ట్రాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూ ఎక్స్టోరింగో రంగాల్లో హెు హెు జి.ఎస్.టి తగ్గుదల ఉ ందన్నారు. జి.ఎన్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్రప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎన్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. అనంతరం ఏపీ ఎంఐపి ఆధ్వర్యంలో లబ్ధి పొందిన రైతులకు వివిధ పనిముట్లు సంబంధించిన ప్రొసెడింగ్ కాపీలను ప్రముఖులచే పంపిణీ చేశారు.అనంతరం జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంపీ దగ్గుమళ్ళ,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళి కృష్ణ, డిడి మధుసూదన్ రెడ్డి, ఏపీఎంఐపి పిడి మధుసూదన్ రెడ్డి, పట్టు పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ పద్మావతి, మత్స్య శాఖ ఏడి రవి కుమార్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేవీపట్నం మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడిగా గోళ్ళ చంటిబాబు



**దేవి పట్నం (ఎల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండల టిడిపి అధ్యక్షునిగా గోళ్ళ చంటిబాబు నీ పోటీ నిర్వహించగా ఇరుపార్టీల మధ్య పోటాపోటీ కొనసాగి చివరకు కార్యకర్తల మద్దతు పూర్తిగా గోళ్ళ చంటిబాబుకి ఉండడంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దేవీపట్నం మండల టిడిపి అధ్యక్షునిగా నియమించారు.. ఆయన మాట్లాడుతూ తాను ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అని సుమారు 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించామని గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో పదవులు నిర్వర్తించి తగు గుర్తింపు పొందామని గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో పదవులు నిర్వర్తించి తగు గుర్తింపు పొందామని తమపై నమ్మకం ఉంచిన కార్యకర్తలకు మాజీ ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తూ తమపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. దేవిపట్నంలో పలువురు సీనియర్ నాయకులు ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. వారు దేవీపట్నం సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, ఏఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, గండి పోచమ్మ ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, నేసిక బాబురావు,కేశవరపు చంద్రకుమార్ (పండు), కళ్ళ సత్యం రాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ,కొండ్ల బొజ్జి రెడ్డి,కత్తుల పండు రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పెరుగాని రామయమ్మ యేసు, కీర్తి గంగరాజు, ఎల్లేటి కృష్ణమోహన్, మాగాపు కుమారి, కారం పోచమ్మ, చారపు రాంబాబు,కొండ్ల చిన్న కొండారెడ్డి,కందికొండ గౌరిశ్వరి,కొమరం మల్లేశ్వరరావు,పుట్టపల్లి మల్లేశ్వరరావు, కర్రి రాజీవ్, ఈతా శివాజీ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్లు సెక్రటరీలు భూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



**తిరుపతి అక్టోబర్ 1(ఎల్లో సింగం)**
బుధవారం తిరుపతి నియోజవర్గం సుగుణమ్మ ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారం జీవకోన 48వ వార్డు , బూత్ 202 కన్వీనర్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు సోంపల్లి తులసి సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెంచల పంపిణీ కార్యక్రమం ప్రతి ఇంటికి ఉదయం వెళ్ళి అందించారు

**విజయనగరం ఎల్లో సింగం**
.విజయనగరం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనురాధ బేగం పుట్టినరోజు సందర్భంగా41డివిజన్తెలుగుదేశం సీనియర్ నాయకులు , అభిమా నులు, పార్టీ కుటుంబ సభ్యులు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి అనురాధ బేగం పుట్టినరోజు తెలుగుదేశం సీనియర్ నాయకులు , అభిమా నులు, పార్టీ కుటుంబ సభ్యులు పుట్టినరోజుశు భాకాంక్షలు తెలిపారు



## గణేష్ న్యూరో రిహాబిలేషన్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్ ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి ( ఎల్లో సింగం)**
తిరుపతి లోని రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ న్యూరో రిహాబులేషన్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్ ను గణేష్ న్యూరో రిహాబులేషన్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్ నుతుడా చైర్మన్,టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ కుటుంబ సభ్యులు దివాకర్ రెడ్డి ఘనంగా ఆహ్వానించి సత్కరించారు.ప్రజలు ఈ రేహాబులేషన్ అండ్ ఫిజియోథెరపీ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# పీఎం స్వానిది పథకాన్ని సద్వినియోగం చేసుకోండి...

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం స్వానిది పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిరు వర్తకులకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచించారు. పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం లో పీఎం స్వానిది పథకం మంజూరైన లబ్ధిదారులతో ఆయన సమావేశం అయ్యారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి పథకం ద్వారా కలుగు లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వానిధి పథకం ద్వారా వ్యాపారస్తులకు ఇదివరకు 10000, 20000 రూపాయల రుణం గరిష్టంగా ఉండగా, ఆ గరిష్ట పరిమితి ఇప్పుడు 50 వేలకు పెంచుతూ ప్రభుత్వం నగదును అర్హులైన అభ్యర్థుల కు అందజేస్తుందని తెలిపారు. ఆ విధంగా ఎంపిక చేయబడిన కొందరు చిరువర్తకులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీదుగా ఋణ మంజూరు పత్రాలను అందజేశారు.దీని ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలని సూచించారు. అలాగే పార్వతీపురం లాంటి పెద్ద పట్టణంలో కేవలం 14 మందికి మాత్రమే ఈ పథకం మంజూరు కావడం విచారకరమని అర్హులు అందరూ ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్వతీపురం పట్టణం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు దృఢ సంకల్పంతో ఉన్నారని అనేక పథకాలు రాబోతున్నాయని తెలియజేశారు బ్యాంకర్లు మెప్మా ఇతర అధికారుల బృందం గ్రామాల్లో పర్యటించి పీఎం స్వానిదికి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,మెప్మా అధికారులు, కౌన్సిలర్ లు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్దిదారులకు పంపిణీ చేసారు. బుధవారం జిల్లాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిడ్నీ బాదితులను కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్వయంగా పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. అలాగే పార్వతీపురం పట్టణంలోని 21 వ వార్డులో పలువురు వృద్దులు, వికలాంగులకు, వితంతవులకు ఎమ్మెల్యే పెన్సన్లు అందజేశారు. వారితో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఉన్నా ప్రతీ నెలా 1న లబ్దిదారుల ఇంటికే పెన్సన్ మొత్తాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా 63.57 లక్షల మందికి నెలనెలా 2745 కోట్ల మేర పెన్షన్ల మొత్తాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత16 నెలల కాలంలో 48 వేల కోట్లకు పైగా మొత్తాన్ని పెన్సన్లు రూపంలో పేదలకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విదంగా



అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయం అధికారులు, కౌన్సిలర్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బొబ్బిలి కోటలో ఆయుధ పూజలో పాల్గొన్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

విజయదశమిని పురస్కరించుకొని బుధవారం బొబ్బిలి కోటలో ఆయుధ పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొబ్బిలి యువరాజా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ఆహ్వానం మేరకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హాజరై ఆయుధ పూజలో పాల్గొన్నారు. ఈ పూజ ప్రతి దసరా ముందురోజు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం జరిగిన పూజల్లో ముందుగా బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలు, రాజరిక పాలనలో వాడిన బంగారు సింహాసనానికి రాజ వంశీయులు సుజయ్ కృష్ణ రంగారావు, రామ్ నాయన, బేబినాయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయుధాలను తిలకించేందుకు, పూజల్లో పాల్గొనేందుకు పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. పూజలకు వచ్చిన వారికి బొబ్బిలి రాజులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర బొబ్బిలి కోట విశిష్టత, ఆయుధాలకు జరిపించే పూజల విశిష్టత గురించి యువరాజా బేబినాయనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొబ్బిలి రాజులు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ పూజలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర తో పాటు పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, రౌతు వేణుగోపాలనాయుడు, బోను దేవిచంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంపుపై ఎమ్మెల్యే విజయ్ చంద్ర కు కృతజ్ఞతలు తెలిపిన ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురపాలక శాఖలోని ఔట్‌సోర్సింగ్ నాన్-పీహెచ్ వర్కర్ల జీతాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ.3,500 చొప్పున వేతనం పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలుకాని కారణంగా గత నాలుగు సంవత్సరాల నుంచి పురపాలక అవుట్ సోర్సింగ్ ఇంజనీర్ కార్మికులు చేస్తున్న పోరాట ఫలితంగా నేటికీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 15 నెలలలో భారీ సమస్యలకు పరిష్కారం దొరికినందుకుగాను ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను కలిసి కృతజ్ఞతలు తెలుపు తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..

# జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లో ఆయనను కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు పథకాలను కలెక్టర్ తో ఎమ్మెల్యే చర్చించారు. పట్టణం సమగ్ర అభివృద్ధికి పలు అంశాలను కలెక్టర్ ముందు ఉంచారు. పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి కలిసి పని చేద్దామని సూచించారు.

# గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..



విజయదశమి పర్వదినం సందర్భంగా గుంటూరు మరియు తాడికొండ నియోజకవర్గ ప్రజలకు మీ కుటుంబ సభ్యులకు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.దేవి అమ్మవారి కృపతో మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిండాలని కోరుకుంటున్నానని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు.

# తిరుమల శ్రీవారి రథోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ,భాను ప్రకాష్,



తిరుమల అక్టోబర్ 1 (ఎల్లో సింగం)

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ జరుగుతున్నాయి.బుధవారం ఉదయంస్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా రథంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి రథోత్సవంలో తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.స్వామివారి రథాన్ని లాగి మొక్కులు చెల్లించుకున్నారు.వేలాదిమంది భక్తులు గోవింద నామ స్మరణలు చేస్తూ స్వామివారి రథాన్ని లాగి భక్తి భావాన్ని చాటుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# దసరా కానుకగా పెన్షన్ పంపిణి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

మండల కేంద్రమైన హొళగుంద స్థానిక ఇంద్ర నగర్ కాలనీలలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య మాజీ రాష్ట్ర యువత కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి'ల కూటమి నాయకులతో దసరా కానుకగా వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు, పెన్షన్ల పంపిణీ వాడవాడలా వేడుకై వెరజల్లింది. మండల కన్వీనర్ తిప్పయ్య మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి కూటమి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వైకుంఠం దంపతుల సంయుక్త నాయకత్వం సమర్థవంతంగా అభివృద్ధి వైపు అడుగులేస్తుందని ఇక ఆలూరులో ప్రజలు ఆశించిన మార్పు మొదలవుతుందని అది వైకుంఠం దంపతుల కార్యదక్షతతోనే సుసాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితోపాటు కూటమి నాయకులు చిదానంద, బూత్ ఇంచార్జ్ మరియు ఐటీడీపీ హనుమంతు జనసేన వీరేష్



మల్లికార్జున.బసప్ప. ఆలూరు వలి బాషా, మంగయ్య, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మా ప్రాంత ప్రజలు సహకారం వల్ల సమాజంలో వచ్చిన గుర్తింపుకు చిరు సత్కారం..!

### స్వాస్ సేవ సంఘం అధ్యక్షులు బుర్లె.పైడినాయుడు

### ఈ సత్కారం నాది కాదు మన స్వాస్ సేవ సంఘం సభ్యులందరి

ఉజ్వల ఎంటర్ ప్రైజస్ వారి సౌజన్యంతో.. మాన్యశ్రీ దితోడు లోకుల గాంధీ ట్రస్టు వారి ఆధ్వర్యంలో.. స్వచ్ఛంద రక్తదానం శిబిరం, రగ్గులు పంపిణీ కార్యక్రమం నెల్లిమర్ల లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వాస్ సేవా సంఘం సేవలకు గాను స్వాస్ సేవా సంఘం అధ్యక్షులైన బూర్లె. పైడినాయుడు ను దుస్సాలువ తో అతిధుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంలో అతిథులు మాట్లాడుతూ స్వాస్ సేవ సంఘం చేస్తున్న సేవలు అద్భుతమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బూర్లె. పైడినాయుడు మాట్లాడుతూ ఈ సత్కారం స్వాస్ సేవా సంఘం సభ్యులైన ప్రతి ఒక్కరికి దక్కుతుందని, మీరందరూ అందిస్తున్న సహకారం వల్ల సమాజంలో వచ్చిన గుర్తింపుకు ఈ సత్కారం నాది కాదని మన స్వాస్ సేవ సంఘం సభ్యులందరి అని రక్తదానం చేయగలిగినోడు దేవుడు కంటే గొప్పోడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకులు గాంధీ ట్రస్ట్ ఫౌండర్ చందక గౌరినాయుడు స్వాస్ సేవా




సంఘం సభ్యులు గణమాన సురేష్, గెడ్డపు సిద్దు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

### సేవా భావంతో వృద్ధులకు వైద్య సేవలందించాలి

### ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జగన్నాథపురం యుపిహెచ్సీలో నిర్వహించిన అవగాహన సదస్సులో బుధవారం ఆయన పాల్గొన్నారు. వృద్ధులకు ప్రత్యేకంగా వైద్య సిబ్బంది ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. డాక్టర్ జగన్మోహన్ వారితో మాట్లాడి ఆరోగ్య పరంగా ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రులు,వైద్య శిబిరాల్లో వయో వృద్ధులకు ముందుగా ప్రాధాన్యతనిచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి,తగు సూచనలు చేయాలని,వారి పట్ల సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని హితవు పలికారు. వృద్ధుల శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు.ప్రతీ ఒక్కరూ వృద్ధుల పట్ల గౌరవ భావంతో మెలగాలని,స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని



కోరారు. ఏ సమాజానికైనా వృద్ధుల జనాభా విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెమో యోగీశ్వరరెడ్డి, సూపర్వైజర్ ఇందిర,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛాంధ్ర' లో బొబ్బిలి నెంబర్ వన్...

### రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన మున్సిపాలిటీ అవార్డు అందుకోనున్న కమిషనర్



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్వచ్ఛంధ్ర కార్యక్రమాల నిర్వహణలో బొబ్బిలి మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంది. ఈనెల 6న విజయవాడలో జరగనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. అలాగే జిల్లాస్థాయి స్వచ్ఛ వారియర్ గా బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన



పారిశుధ్య కార్మికుడు మంగళగిరి బంగారి ఎంపికయ్యారు. పారిశుధ్య నిర్వహణ పనుల్లో ఉత్తమంగా సేవలు అందిస్తున్నందుకు ఈ గుర్తింపు పొందాడు. అతనికి ఈ అవార్డును జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి అందజేయనున్నారు.

## మండలంలోని భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజలు



హొళగుంద,ఎల్లో సింగం

మండలంలోని విజయదశమి ముందు రోజు నిర్వహించుకునే ఆయుధ పూజ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన హొళగుంద తోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించరు. సందర్భంగా మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ నివాసం నందు బంగారు ఖడ్గం తో పాటు రకరకాల ఆయుధాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు, విద్యుత్ కార్యాలయం నందు ఆయుధ పూజా కార్యక్రమాన్ని చేపట్టి నైవైద్యాలను సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.

## మెట్టుగూడ జలపాతం వద్ద ప్లాస్టిక్ నిషేధం

### ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

సీతంపేట అక్టోబర్ 01(ఎల్లో సింగం)



సీతంపేట ఐటిడిఏ పరిధిలో మెట్టుగూడ జలపాతం వాటర్ ఫాల్ ప్రాంతంలో ప్లాస్టిక్ రహితజలపాతం గా ప్రకటించడం అయినదని ఐటీడీఏప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మెట్టుగూడ జలపాతం వద్దప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు పాలిథిన్ సంచులు పూర్తిగా నిషేధించడం అయినదని తెలిపారు. అదే విధంగా జలపాతానికి వచ్చే పర్యాటకులు సబ్బులు, షాంపూలు వంటివి కూడా వినియోగించరాదని తెలిపారు. జలపాతానికి వచ్చేపర్యాటకులు ప్లాస్టిక్ నిషేధంపై సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని పీవో తెలిపారు. జలపాతం వద్ద ప్లాస్టిక్ నిషేధం నియామావళినిఉల్లంఘించిన వారిపై జరిమానా విధించబడునని ఈ సందర్భంగా పీవో తెలిపారు.

## 97శాతం పింఛన్లు పంపిణీ

సీతంపేట అక్టోబర్ 01(ఎల్లోసింగం)

మండలంలో 31 సచివాలయాల పరిధిలోని53పంచాయతీల్లోబుధవారం 7,927 పింఛన్లకు గాను 7,725 పింఛన్లు పంపిణీ చేశామనిఎంపిడిఓ బీబీ మిశ్రో తెలిపారు. మొత్తం 97.45 శాతం పింఛన్లు అందించినట్లుతెలిపారు. ఇప్పటికే మన్యం జిల్లాలో మొదటి స్థానంలోతాముఉన్నట్లువెల్లడించారు.

## నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణ స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

కొత్త సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి బుధవారం అడ్డాపుశిలలో పరిశీలించారు. పార్వతీపురం పట్టణం శివారులోని అడ్డాపుశిల వద్ద 59.80 ఎకరాల్లో కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి స్థలాన్ని గతంలో ప్రతిపాదించారు. ఆ స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, అనుకూల పరిస్థితులను పరిశీలించారు. జిల్లా ఏర్పాటుకు ముందు గత జిల్లా యంత్రాంగం కూడా భవన నిర్మాణానికి ఈ స్థలాన్ని ప్రతిపాదించిన సంగతి విదితమే. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ రెడ్డి, పార్వతీపురం తహసీల్దార్ సురేష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నేనెప్పుడూ అందుబాటులో ఉంటాను

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



చంద్రగిరి అక్టోబర్ 1( ఎల్లో సింగం)
చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రజా సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం ,ఎమ్మెల్యే పులివర్తి నాని .చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండలం జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది : ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరపాలనలో చిన్నగొట్టిగల్లు మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే.జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 48.80లక్షల రూపాయలతో 5 అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది: ఎమ్మెల్యే గ్రామ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 317 మందికి,తల్లికి వందనం 174 మందికి, దీపం పథకం 25 మందికి, గోకులం షెడ్లు 25 మరియు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 979 లబ్ధిదారులకు సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరిగింది పులివర్తి నాని. గ్రామ సచివాలయం పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు కొరకు 39 అర్జీలు స్వీకరించినట్టు తెలిపిన ఎమ్మెల్యే .గ్రామ సచివాలయం పరిధిలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.చిన్నగొట్టిగల్లు మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో స్మశానవాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తానని తెలిపిన ఎమ్మెల్యే . గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలు సుమారు 50% వరకు పరిష్కారం అయ్యాయి కొన్ని అర్జీలు కోర్టు, ఇతర పరిధిలో ఉండడం వల్ల పరిష్కారం చూపలేకున్నాం ఎమ్మెల్యే .ప్రజలు చెప్పిన సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను పెంపు , యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు పథకాలను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన ఘోర తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చిన్నగొట్టుగల్లు మండలం అభివృద్ధి నోచుకోలేదు. నాయకులు, అధికారుల సమన్వయంతో జంగావాండ్లపల్లి సచివాలయాల పరిధిలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని అన్నారు . సంక్షేమ పథకాలు అందని వారు వారి సమస్యను అధికారుల వద్దకు తీసుకువెళ్లితే సాధ్యాసాధ్యాలను పరిశీలించి సమస్య పరిష్కారం చూపుతారని ప్రజలకు తెలిపిన ఎమ్మెల్యే. మండలం పరిధిలోని అన్ని పంచాయతీలలో, గ్రామాలలో స్మశానవాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తా అని తెలిపిన ఎమ్మెల్యే.అనంతరం జంగావాండ్లపల్లి సచివాలయాల పరిధిలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని సమస్యను విన్న ఎమ్మెల్యే.జంగావాండ్లపల్లి సచివాలయాలో స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్ , పింఛను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, వాటర్ ట్యాంక్, డ్రైనేజ్, పలు సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలిందిగా పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు మంజూరు....

## మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
రాష్ట్రంలో అర్హులందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తుందని మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీలోని బుధవారం గొల్లపల్లిలో బుధవారం సాయంత్రం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు అనుభవంతో సంక్షేమ ఇంత పెద్ద ఎత్తున దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతోందని అన్నారు. మనకన్నా మూడు నాలుగు రెట్లు పెద్ద రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో కూడా మనం ఏదైతే పింఛన్లు కి మన రాష్ట్ర బడ్జెట్ లో కేటాయిస్తున్నాము దాంట్లో మూడోవంతు కూడా ఇవ్వట్లేదని తెలి పారు.సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండడం చంద్రబాబు విజన్ కి తార్కాణం అని అన్నారు.చంద్రబాబు నాయుడు మాటిచ్చిన ప్రకారంగా సంపద దృష్టి మీద కూడా ఎక్కువగా దృష్టిపెట్టడం జరిగిందని చెప్పారు. ఈ రోజు సూపర్ సిక్స్ కార్యక్రమం అమలు చేయడానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల నుంచి ఆటో డ్రైవర్లకు కూడా సంబంధించిన నగదును కూడా పంపిణీ జరుగుతుందని తెలిపారు. మరోవైపు జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం విధించే పను లు జీఎస్టీ ఏదైతే ఉందో అది గతంలో కాకుండా గణనీయంగా తగ్గించడం జరిగిందని చెప్పారు. స్లాబులు కూడా గతంలో ఎక్కువ స్లాబ్ నుంచి తక్కువ స్లాబ్ కు పెట్టడం జరిగిందని ఈ విధంగా ప్రజలకి మేలు చేయడానికి ప్రజల మీద భారం మోపకుండా చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్నారని తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా అనేక రకాలుగా జగన్ ప్రభుత్వం భారం మోపింది అని, ఆ పద్ధతులు మేము అవలంబించమని తెలిపారు. ఏదైతే ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఏ హామీలను ఆ ప్రకారంగానే ప్రజలకి మేలు చేయటానికి ప్రజల మీద భారం మోపకుండా ఈ కూటమి ప్రభుత్వం సంవత్సరం పాటు నడిచిందని అన్నారు.రాబోయే నాలుగు సంవత్సరాల కూడా ఇంకా మెరుగైన పద్ధతిలో ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఈ ప్రభుత్వం నడవటానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బొబ్బిలి కోటలో ఘనంగా ఆయుధ పూజ....

## ఆయుధ పూజలో పాల్గొన్న బొబ్బిలి రాజవంశీయులు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
బొబ్బిలి కోటలో ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు.బొబ్బిలి రాజవంశీయులు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఆయన సోదరుడు రామకృష్ణ రంగారావు, మరో సోదరుడు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన వారి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం 10 గంట లకు బొబ్బిలి కోట లో ఉన్న దర్బార్ మహల్ లో వేద పండితుల ఆశీర్వచ నాల మధ్య ఆయుధపూజ నిర్వహించారు. అలనాటి బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలు తుపాకీలు, కత్తులు, బల్లాలు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగానే బొబ్బిలి రాజులు పూర్వీకులు వాడిన బంగారు వెండి సింహాసనాలకు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక పూజలు అలనాటి బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలు తుపాకీలు, కత్తులు, బల్లాలు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగానే బొబ్బిలి రాజులు పూర్వీకులు వాడిన బంగారు వెండి సింహాసనాలకు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొబ్బిలి పట్టణ పరిసర గ్రామాల నుంచి కాకుండా జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి ఈ ఆయుధ పూజను తిలకించేందుకు వేలాదిగా అభిమానులు హాజరయ్యారు. వచ్చిన ప్రతి ఒక్కరికి బొబ్బిలి కోటలో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అనంతరం సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే బేబినాయన మీడియాతో మాట్లాడు తూ గత బొబ్బిలి యుద్ధం విశేషాలను వారి పూర్వీకులు సాధించిన ఘన చరిత్రను వివరించారు.ఈ ఆయుధ పూజ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# వ్యాధులను సకాలంలో గుర్తించాలి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి
:గరుగుబిల్లి మండలము లో వ్యాధి లక్షణాలు గుర్తించి,సకాలంలో తగు నిర్ధారణ జరపాలని ఎన్.సి.డి పీఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిపిఎంఓ డా పిఎల్. రఘుకుమార్ లు అన్నారు. ఎస్ఆర్.పేట లో హెల్త్%ఽ%వెల్నెస్ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు.ప్రతీ రోజూ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షలపై ఓపి రికార్డులో పరిశీలించారు.ఆరోగ్య సమస్యలు,వ్యాధి లక్షణాలు,నిర్ధారణ పరీక్షలు నమోదు తీరును గమనించారు.ప్రజారోగ్య సమస్యలను స్పష్టంగా తెలుసుకొని,తగు చికిత్స అందేలా చూడాలన్నారు. కేంద్రంలో మందుల నిల్వలు,కాల పరిమితి తనిఖీ చేశారు.అక్కడ గర్భిణీలతో మాట్లాడి,ఎంసిపి కార్డులో ఆరోగ్య పరీక్షల వివరాలు పరిశీలించారు.ఎన్.సిడి4.0 సర్వేపక్కాగా చేపట్టి దీర్ఘకాలిక రోగులు,ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాల గుర్తించడంపై దృష్టి సారించాలన్నారు.ఎప్పటికప్పుడు ఆరోగ్య సర్వేలు చేపడుతూ క్షేత్ర స్థాయిలోనే వ్యాధులను సకాలంలో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది ఇంద్రాణి,సరస్వతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in